# గొల్యాతు
# భక్తిహీనత యొక్క భద్రతలేమి
## (17:1–54)

గ్రీకు పురాణ గాథలగల మహా గొప్ప వీరులలో అఖిలెస్ ఒకడు. గ్రీకులు ట్రాయ్‌ని ఓడించిన యుద్ధంలో అతడు ప్రధాన పాత్రను వహించాడు. ఇల్లియడ్‌లో హోమర్ అతన్ని వర్ణించాడు. అతడు పుట్టాక, అతని దేహం దృఢంగా ఉండాలని అతని తల్లి అతనిని స్టయిక్స్ నదిలో ముంచింది. ఆమె అతనిని మడిమెతో పట్టుకున్నందున అతని దేహంలో ఆ భాగాన్ని నీళ్లు తాకలేదట. తత్ ఫలితంగా అతనికి భద్రతలేమి ఒక్క చోట కలిగింది. ట్రోజన్ యుద్ధంలో, పారిస్ అనే శత్రువు విషపూరితమైన బాణంతో అఖిలెస్‌ను మడిమ దగ్గర కొట్టాడు. ఆ గాయంతో అఖిలెస్ మృతినొందాడు.

అఖిలెస్ రూప చిత్రము, జయింపబడనొల్లనిదిగా కన్పించే ఆ భావన – దేవునికి బైబిలునకు, సంఘానికి, క్రైస్తవుడు అనే దాని కంతటికి విరోధముగా, భక్తిహీనతకు ఉదాహరణగా ఉంది. భక్తిహీనత యొక్క దూషణ, పరిహాసం – అంతా ఎవ్వరూ జయించలేనిదిగా కనిపిస్తుంది, కాని నిజానికి అందులోనే విపత్కరమైన అభద్రత దాగియుంది.

1 సమూయేలు 17లో భక్తిహీనత వల్ల కలిగే అభద్రతకు ఒక మహత్తరమైన ఉదాహరణ ఉంది. గాతువాడైన గొల్యాతు అను మహా శూరునితో మనకు పరిచయం అయింది. అతడు భక్తిహీనత కంతటికి ప్రతిరూపమైయుంటాడు. అతడు వ్యర్థుడు, భక్తిహీనుడు, మానవత్వం లేనివాడు, తన్ను తాను సేవించుకునేవాడు. ఈ అధ్యాయంలో భక్తిహీనతకు సంబంధించి ఆశ్చర్యకరమైన పాఠం కానవస్తుంది.

మిక్మషులో ఫిలిష్తీయులు ఓడిపోవడంతో ఆరంభమై సౌలు యొక్క పరిపాలనా కాలమంతా వారితో సంఘర్షణల పరంపర కొనసాగింది (14:52). ఈ కాలంలో జరిగినవాటితో ఎక్కువ ప్రాముఖ్యమైన యుద్ధం 1 సమూయేలు 17లో ఉంది. ఏలా అను లోయలో ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులను ఎదుర్కొంటున్నారు. సహజమైన ప్రకృతి ఈ యుద్ధానికి ప్రత్యేకతను కలిగించింది. ఆ లోయ రమారమి ఒక మైలు వెడల్పుంటుంది. దాని మధ్యలో, నీటి యొక్క కోతకు పన్నెండు అడుగుల లోతు, ఇరవై అడుగుల వెడల్పున నేల కొట్టుకొనిపోయింది. వేసవి కాలంలో ఆ కాలువ అడుగున ఒక చిన్న సెలయేరు పారుతుంది. అందులో నీళ్లచేత నునుపు చేయబడిన గుండ్రని రాళ్లు దొరుకుతాయి. ఆ లోయ ఏర్పడిన విధానమే ఒక సైన్యం మరొక దానిని ముట్టడి వేయడానికి సాధ్యం కాకుండ చేస్తుంది. ఎందుకంటె ఒక సైన్యం రెండవ దాని కొండ చరియ చేరేలోపు శత్రు సైన్యం వీరిని హతం చేస్తుంది. దానికి ఒకే జవాబు ఏమంటే ఒకనితో నొకడు పోరాడడమే. ఆ కొండ చరియ యొక్క యిరువైపుల రెండు సైన్యాలు నలభై దినాలుగా

కూడి వస్తూ, గొల్యాతు యొక్క సవాలును విని తిరిగి వెళ్లడం జరుగుతుంది. దినానికి రెండు మారులు అలా జరుగుతుంది (17:16).

సైనికుల అవసరాలు సైనికుల యిండ్ల వద్దనుండి అందుతాయి. ఇక్కడ యువకుడైన దావీదు రంగంలోకి ప్రవేశిస్తాడు. దావీదు యిప్పటికి రమారమి పదునెనిమిది సంవత్సరాల ఈడుగలవాడైయుండవచ్చు. సైనిక సేవలో చేరడానికి అతనికి యింకను వయస్సు చాలదు (సంఖ్యా. 1:3). అతడు “చిన్నవాడా” అని పిలువబడ్డాడు (17:58). చిన్నవాడా అని పిలువబడిన ఈ సమయానికి వివాహపు వయస్సుకు వచ్చిన యువకుడుగా ఉండవచ్చు. యెష్షయి అతనితో భోజనాన్ని పంపి, సైన్యంలో ఉన్న తన ముగ్గురు అన్నల సమాచారం ఇంటికి తెచ్చునట్లు చేసాడు.

యౌవనోత్సాహం దావీదును ఇశ్రాయేలు శిబిరానికి త్వరగా చేర్చింది (17:20), ఆ బలశూరుని ఆ దినపు తొలి సవాలును అతడు విన్నాడు. గొల్యాతు సవాలుకు ప్రత్యుత్తరం లేనందుకు విస్మయుడయ్యాడు. గొల్యాతుకు బదులు చెప్పేవాడు ఎవడును లేకుండుట చూచి, గాతునుండి వచ్చిన ఆ మహా బలశూరునికి స్తంభించిన యుద్ధం నలభై ఒకటవ దినాన దావీదు బదులు యివ్వ ప్రయత్నించాడు. నిర్ణీతమైన ఆ దినమున, భక్తిహీనత యొక్క అభద్రతను కనుగొన్న దావీదు దేవుని కొరకు మహా ఘన విజయాన్ని సాధించాడు.

## భక్తిహీనతలోని వాస్తవం కాని ఆత్మ స్తుతి

నలభై రోజుల వరకు గొల్యాతు ఎదురులేనివాడుగా ఉన్నట్టు కన్పించాడు (17:4నుండి). తిరుగులేని “శూరుడుగా” కొండ చరియ యొక్క యిరు ప్రక్కల ఉన్నవారికి ఏకాభిప్రాయం కలిగించింది (17:4, 23). ఈ బిరుదు అక్షరార్థంగా యుద్ధంలో జయించబోయేవానిని సూచిస్తుంది. గొల్యాతు యొక్క ఉనికి ఉద్రేకం కలిగించేదిగా ఉంది. ఇశ్రాయేలీయులు భయపడడానికి అదే హేతువుగా ఉంది. ఈ మహా బలశాలి తొమ్మిది అడుగులకు మించి ఎత్తుగా ఉన్నాడు. సరాసరి ఇశ్రాయేలీయును అధిగమించి యున్నాడు. ఖ్యాతిగాంచిన అతడు మిగిలినవాడు (సంఖ్యా. 13:28).

భౌతికమైన దేహ దారుఢ్యానికి తోడు, గొల్యాతు యొక్క కవచం చూపునకు భయం పుట్టించేదిగా ఉంది. చేప యొక్క పొలుసువలె ఒకదానిమీద ఒకటి పడియుండే యిత్తడి ప్లేటులతో చేయబడినదై పై వస్త్రంవంటిది అతనికుంది. అది మాత్రమే అయిదువేల తులముల బరువుగలది. అతని కాళ్లకు రాగి కవచమును, అతని భుజముల మధ్య రాగి బల్లెము ఉంది. అతని ఈటె మహా గొప్పది. దానికొన అయిదు వందల తులముల యినుము ఎత్తుగలది. అతని తలమీద శిరస్త్రాణముంది. మరియు ఒకడు అతని ముందు డాలును మోసుకొని పోయాడు.

అతని భౌతికమైన ఆకారంతో గొల్యాతు యొక్క అహంకారం ఇశ్రాయేలీయులలో భీతిని రేకెత్తించింది (17:10). అతని మాటలు ఇశ్రాయేలీయలను వణికించాయి. అతని భుజము శిరము, రాజుతోసహా, ఇతరులందరి కంటె ఎత్తుగా వారి ముందు నిలబడ్డాడు. గొల్యాతు తన సవాలును విసరిన ప్రతిసారి ఇశ్రాయేలీయుల హృదయాలు భయకంపిత

మయ్యాయి.

గొల్యాతు ఆత్మ స్తుతి నేడు దేవుని పరిశుద్ధులను ఎదిరించే ఆధునిక సందేహవాదులను పోలియుంది. బైబిలు కేవలం మ్యూజియంలలోనే ఉండేలా చేస్తానని ప్రగల్భాలు పలికాడు ఖ్యాతిగాంచిన వాల్టేర్. వాల్టేర్ మరణానంతరం అతని ముద్రణ యంత్రం బైబిళ్లను ముద్రించింది. మరియు పంపిణీ జరిగేవరకు అతని యింటనే అవి భద్రం చేయబడ్డాయి! అక్టోబరు 20, 1980 టైమ్ (*Time*) మాస పత్రికలో – సృష్టి క్రమాన్ని నమ్మేవారు దేవుని యందలి తమ విశ్వాసాన్ని నిలబెట్టుకొనండి అంటూ కార్ల్ సాగన్ సవాలు చేశాడు.[1] అతని సవాలునెదిరించాక అతడెప్పుడూ ప్రతిక్రియ చూపలేదు![2] సాగన్ మరియు అతనివంటివారు దేవుని ఉనికిని తప్పుపట్టుతారు, అయితే గొల్యాతు పలుకులవలె, అట్టి ప్రగల్భాలు వ్యర్థమైనవి.

ఆధునికులైన విశ్వాసులు గమనించండి. భక్తిహీన ప్రగల్భాలలో ఏ సారమూ లేదు (2 పేతురు 2:12, 17–19 పోల్చి చూడు). లేఖనాలలో భయంకరమైన సమస్యలున్నాయని కొందరు అంటారు. కాని ఆ విపరీత వాదనను వారెన్నడు వాస్తవ సాక్ష్యాధారాలతో బలపరచినవారు కారు! నాస్తికత్వం, మిధ్యావాదం, సందేహవాదం యొక్క సవాలులు ఎంతో గొప్పగా ఉన్నట్టు కన్పిస్తాయి కాని, గొల్యాతువలె భక్తిహీనత కేవలం చేతగాని ప్రగల్భాలతో కూడినవైయుంటాయి! (17:49, 50).

## భక్తిహీనత యొక్క విదితమైన రక్షణ లేమి

లయముకానివాడైనట్టుగా కన్పించిన గొల్యాతుకు ప్రాణానికి ఆపద తెచ్చేదిలా రుజువు చేయబడిన ఆఖిలెస్ యొక్క మడిమె ఉంది. గొల్యాతును కలిసికొనడానికి సౌలు దావీదుకు అనుమతి యిచ్చిన తక్షణమే, ఆ యువకునికి తన కవచాన్ని ధరింపజేయడానికి రాజు ప్రయత్నించాడు (17:38). కవచమంటే, అక్షరార్థంగా “యుద్ధపు దుస్తులు,” ప్రాణ రక్షణ కొరకు సైనికుడు ధరించే వస్త్రం వంటిది. కాని దావీదు ‘గొర్రెలకాపరి’ దుస్తులనే ధరించదలచాడు. అతనిచేత ఖడ్గమైనను లేదు; కవచమేదీ ధరించుకోలేదు; ఏ ఆయుధమును దావీదు కొనిపోలేదు. అతని వద్ద ఉన్నదంతా కేవలం వడిసెల మాత్రమే. దేవునియందలి తన విశ్వాసమే దావీదుకు ఉన్న మహా గొప్ప ఆయుధం!

రెండు స్థానాలు తిరిగి వాటి యథా స్థానానికి వచ్చి చేరుకున్నాయి. అక్కడ విశ్రమిస్తూ, కొండ సందులోనుండి యువకుడైన దావీదు దిగి వచ్చుటను వారు చూచారు. నెమ్మదిగాను నిశ్శబ్దంగాను, అతడు ఆ సెలయేరులో ఆగి అయిదు నున్నని రాళ్లను ఏరుకున్నాడు. అప్పుడు ఫిలిష్తీయులకు ఆశ్చర్యం కలిగించేలా, దావీదు కొండ ఎక్కి ఫిలిష్తీయుల ప్రక్కకు వెళ్లాడు! అప్పటికి గొల్యాతు కూర్చుండి యుండవచ్చు. దావీదు తన సవాలుకు బదులు చెప్ప వచ్చియున్నాడని అతడు గ్రహించినప్పుడు, అతడు దావీదును భయకంపితమైన మాటలతోను, శపించడంతోను ఎదుర్కొనబోయాడు. దావీదు జవాబులో విశ్వాసం తప్ప భయం ఏమియూ కన్పించలేదు. ఒక్క రాయి మాత్రం తీసికున్నాడు, ఒక్క దెబ్బతో దేవుని సహాయమువలన ఆ మహా బలశూరుడు పడిపోయి శిరచ్ఛేదనం పొందాడు.

ఆధునికైన మనిషిని మరియు మహా బలశూరుడైన గొల్యాతును శతాబ్దాలు వేరుచేసినా, భక్తిహీనత యొక్క వ్యర్థతను లయపరచడానికి అదే సాధనాలు ఏకమౌతాయి. ఈ క్రింది విషయాలలో గొల్యాతు మరియు భక్తిహీనత యొక్క రక్షణ లేమి విదితమైయుంది: దేవుని కొరకైన అలక్ష్యత మరియు తిరస్కారము (17:43, 45); కాపుదల కొరకు తనను నమ్ముకొనడం (17:10, 45; యిర్మీయా 10:23); అల్పమైనవాటిలో అపాయం చూడలేక పోవడం (అంటే, వడిసెల 17:43; 1 కొరింథీ. 1:27తో పోల్చి చూడు); గర్వము మరియు అహంభావము (17:44; సామె. 16:18).

## భక్తిహీనత యొక్క అంతిమ గమ్యం

విశ్వాసులు భక్తిహీనత యొక్క సవాలులను ఎదుర్కొంటూనే ఉంటారు. అట్టివి ఉపాధ్యాయులు, దగ్గర స్నేహితులు, పనిలో కలిసియుండేవారు లేక కుటుంబ సభ్యులలోనుండి సహా రావచ్చు. విశ్వాసులు తిరస్కారాన్ని, ప్రశ్నలను ఎదుర్కొంటారు. అపవాది తన తంత్రాలను ప్రయోగింపకుండ విశ్రమించడు (2 కొరింథీ. 4:8, 9; 10:3–5). బహు ఎక్కువ మంది పరిశుద్ధులు సౌలువలెను ఇశ్రాయేలు ప్రజలవలెను – భక్తిహీనతను ఎదుర్కొన్నప్పుడు వారు తమ ముఖాలను కప్పుకొంటారు (17:24). పరిశుద్ధులలో చాల తక్కువ మంది దావీదువలె భయపడ నిరాకరిస్తారు (17:36, 48). విశ్వాసులు స్థిరమైన నమ్మికతో భక్తిహీనతను ఎదుర్కొంటే, విజయం తప్పకుండ వస్తుంది! (17:45–51; యాకోబు 4:7).

భక్తిహీనతను ఎదుర్కొని జయించడానికి మన జీవితంలో ఈ క్రింది విషయాలను గుర్తించవలసియుంటుంది:

మొదటిది, భక్తిహీనత (నిర్దేవత్వము) యొక్క సవాలులు ఎంతో అధికమై పొర్లి వస్తున్నట్టు కన్పిస్తాయి, మరియు అవి మన హృదయంలో భయము రేకెత్తించడానికి చిత్రింపబడతాయి (1 తిమోతి 1:7, 8; యెహెజ్కేలు 2:6; 3:9; 1 కొరింథీ. 16:13; ఫిలిప్పీ. 1:27, 28).

రెండవది, మనం వంటరి పోరాటం చేయవలసి వచ్చినా, మనం దేవుని కొరకు నిలిచి తీరాలి, మౌనంగా ఉన్న జన సమూహంతో నిలిచి ఉండడానికి దావీదు నిరాకరించాడు (17:32). దేవుడు తనకు తోడైయున్నంత మట్టుకు, యుద్ధ భారాన్ని భరించడానికి అతడు పరిపూర్ణంగా యిష్టపడ్డాడు (17:37; 1 కొరింథీ. 15:58తో పోల్చి చూడు).

మూడవది, (మత హీనత) భక్తిహీనత యొక్క తిరస్కారాలను, అహంభావాన్ని జయించడానికి ఒకే ఒక మార్గం దేవునియందు మన నమ్మికను నిలపడమే (17:37, 47ను; కీర్తన. 27:1; 35:1–7; యెషయా 65:24; 2 సమూ. 22:1నుండి; కీర్తన. 18:29–35లతో పోల్చి చూడు).

నాల్గవది, భక్తిహీనత స్థిరమైన, వీడని విశ్వాసంచే ఎదిరింపబడినప్పుడు, అది పారిపోతుంది! (17:51; మత్తయి 4:11). సౌలు భక్తిహీనతను ఎదుర్కోలేకపోయాడు

ఎందుకంటె – అవిధేయతవలన దేవునితో తనకున్న బంధకాలన్నిటిని తెంచుకున్నాడు. తాను యిప్పుడు చేయగలిగిందంతా గొల్యాతును చంపినవానికి బహుమానాలు వాగ్దానం చేయడం మాత్రమే (17:25). దావీదువలె దేవునియందు దృఢమైన విశ్వాసము మరియు పవిత్రమైన జీవితాలను కలిగియుందాం. దానితో భక్తిహీనతను మనం ఓడించవచ్చు! పరలోకమందున్న తండ్రియందు నమ్మికయుంచిన బలహీనుడైన దేవుని బిడ్డ, లోకాన్ని జయించడానికి చాలినంత బలముగలవాడైయుంటాడు! (యోహాను 16:33).

## ముగింపు

ఈ కాలంలో చాలమంది ప్రజలు గొల్యాతుకు పోలికగా ఉండడం ఆశ్చర్యం కాదా? భక్తిహీనులైనవారికి అతడు స్మారక చిహ్నమై ఉంటాడు. యుద్ధంలో గెలువలేక పోవడానికి క్రీస్తు మార్గమే ఏకైక మార్గమనే సూచనయైయుంది! దావీదువంటి విశ్వాసాన్ని వెంటాడి భక్తిహీనతను జయించుదము.

కర్నల్ ఎథన్ ఏలన్ అనే గ్రీన్ మౌన్‌టెన్ బాయిస్ నాయకుడు భయంకరమైన నాస్తికుడు. అతని భార్య భక్తిగలదైయుండి వారి కుమార్తెలకు సువార్తను బోధించింది. కుమార్తె జబ్బుపడింది, ఆమె చనిపోక ముందు తన చివరి మాటలు వినడానికి అతని తండ్రిని పిలిచారు: “నాయనా, నేను చనిపోబోతున్నాను. నీవు నేర్పించిన సూత్రాలను నమ్మమంటారా లేక మా తల్లి నేర్పించిన సూత్రాలను నమ్మమంటారా?” అని ఆ చిన్నది తన తండ్రిని అడిగింది. తన ఉద్వేగాలను స్వాధీనపరచుకొనడానికి గాను ఒక క్షణం సేపు ఆగిన తరువాత, “నీకు నీ తల్లి నేర్పించిన సంగతులనే నమ్ము” అని అతడు బదులిచ్చాడు. భక్తిహీనత యొక్క రక్షణ లేమి తేటపడింది. సువార్త యొక్క ఆజ్ఞలకు విధేయతను ఎవడైనా ఎలా నిరాకరించగలడు?

---

సూచనలు

[1]Frederic Golden, “The Cosmic Explainer,” *Time*, 20 అక్టోబరు, 1980, పేజీ 63.
[2]Thomas B. Warren, “బైబిలు సృష్టి వాదులకు వ్యతిరేకంగా ప్రొఫెసర్ కార్ల్ సాగన్ యొక్క ‘బహిరంగ సవాలును’ ఎదుర్కొనడానికి అంగీకరిస్తున్నాడా?” *Spiritual Sword,* అక్టోబరు, 1981, పేజీ 28–31.